# అడ్డుకట్ట

**— ఆకెళ్ళ వెంకట సూర్యనారాయణ...**

మొన్న వర్షం-నిన్నా అదే వర్షం. పేదోళ్ళంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈవాళా అదే వర్షం. ఆకాశంమీద బలిసిన షావుకార్ల మబ్బులు చిక్కబడుతున్నాయి. ఆకాశానికి చిల్లుపడ్డట్టు, కలవారి ఆగ్రహం లేనివారిమీద ఒంపుతున్నట్టు వర్షం పడుతూనే వుంది. అనుక్షణం తీవ్రమౌతోంది.

ఆ ఇంటిమీద కాకి ఈ ఇంటిమీద వాలకుండా వర్షం పడటంవల్ల కాకులకు, కాకుల్లా ఎండనక, వాననక కడుపునింపుకునే కష్టజీవులకు ఇబ్బందిగా వుంది. రోడ్డుమీద మనుషులు లేరు. రిక్షాలు లేవు. అంగళ్ళు లేవు. అంగడిలో అందాన్ని అమ్ముకునే అమ్మాయిలు లేరు. వరపరా కోస్తోంది చల్లగాలి. సూదుల్లా గుచ్చుతున్నాయి చినుకులు. జనం గుహల్లాంటి గుడిసెల్లో తలదాచుకున్నారు.

పైనుంచిపడే వర్షంకంటే-పైకప్పు మీద పడుతుందేమోననే భయంతో గజగజా వణుకుతున్నారు. ఈవైపునుంచి ఆవైపుకు, ఆవైపునించి ఈవైపుకు సర్దుకుంటూ సహనం చచ్చినపుడు పచ్చిబూతుల్లో వర్షాన్ని తిట్టుకుంటున్నారు. ఆకాశంకేసి ఆశగా చూస్తున్నారు. నిట్టూర్పు విడుస్తున్నారు. మరుక్షణం తమ పరిస్థితికి తామేబాధపడి వేదాంతంతో ఓదార్చుకుంటున్నారు.

ధనపతిగారి కారు బంగ్లాముందు ఆగింది ప్రకృతిఅంతా జలమయం అయినా....ఆయన "బిజినెస్" తగ్గలేదు. ఆయన 'ఎవర్ బిజీ' కాకుంటే ఆరిణాల కూలీకి ఇటుకలు మోసిన ధనపతిగారీవాళ బంగారు ఇటుకలు బాత్ రూంలో మొజాయిక్ ఫ్లోర్ కింద దాచిపెటలేరు. ఆరు సినిమాహాల్సుకు నాలుగు మిల్లులకు మూడు బంగ్లాలకు ఇదరాడాళ్ళకు యజమానీ కాలేరు.

కారు బంగ్లాగేటుముందు ఆగగానే డ్రైవర్ కేసి చిరాగ్గాచూశారు ధనపతిగారు. డ్రైవర్ మాట్లాడకుండా గేటుముందు పారుతున్న నీటి ప్రవాహాన్ని చూస్తూవుండిపోయాడు.

"ఏం దారి కనిపించటంలేదా ?"

"నాకు దారితెల్సును సార్! కాని సాయంత్రమువచ్చే కారకు....", డ్రైవర్ నసిగేడు.

తనస్టాఫ్ ముందుచూపు కోక్షణం ధనపతిగారు ముచ్చటపడ్డారు. ముఖంమీద ముచ్చటను కనిపించకుండా ముడుచుకుని తలూపేరు.

బంగ్లా వాచ్‌మేన్ పరుగెత్తుకొచ్చి గేటు తెరిచేడు. కారు గేటులోంచి పోర్టికోలోకి వెళుతుంటే ఆయన భృకుటి ముడిపడింది. పోర్టికోలో కారుదిగి ధనపతిగారు అటేచూస్తూ ఉండిపోయారు.

దేశంలో గొప్పోళ్ళు—బీదోళ్ళు కల్సి అన్నదమ్ముల్లా వుంటున్నారనటానికి నిదర్శనంగా

**యవ్వనం వాగులా పొంగుతున్న కొండయ్య కూతుర్లు అడ్డుకట్ట వేస్తున్నారు. మోకాళ్ళవరకు పరికిణీలు ఎగగట్టి మట్టిలో కూరుకుని పోతు వానలో పస్జేస్తున్నారు. జాకెట్లు వంటికి అతుక్కుపోయేయి వయసులోఉన్న ఆపిల్లల ఒంపుల్నివయ్యారాల్ని వర్షంబయటపెడుతోంది**

ధనపతిగారి బంగ్లా, పక్కనే కొండయ్య మట్టికొంప కల్సేకాపురం చేస్తున్నాయి.

ఆ మట్టి కొంపకి, అందులోఉండే పేదోళ్ళ బ్రతుకుల్లాగే పునాదులులేవు. కాస్త ఎత్తుగా మట్టిదిబ్బ మీద ఉందాపాక. ఆ పాక-బంగ్లాకి మధ్య కత్తుల్లా చీలే ఫెన్సింగ్‌వైరే అడ్డు.

గర్భశోకంతో కుమిలిపోతున్న ఆకాశంనించి ఆగకుండా పడుతున్న వర్షం, కొంపలో ఉన్న కొండయ్యని పిల్లల్ని పరామర్శచేసి. సరిగ్గా ఫెన్సింగ్ వైర్ దాటి మట్టితోపాటొచ్చి బంగ్లాముందు సిమ్మెంట్ చప్టామీదకు చేరుతోంది.

అదిగో అక్కడే ఆగిపోయింది ధనపతిగారి చూపు. తల పంకించేరు కారు దిగి లోపలకు వెళ్ళిపోయారు. మరో పదినిమిషాల తర్వాత డ్రైవర్ కొండయ్యను ఆయనముందు ఒంటికాలితో హాజరు పరిచేడు.

కొండయ్యకి యాభై ఏళ్ళుంటాయి. రైల్వేలో పాయింట్స్‌మేన్‌గా పనిచేస్తుంటే, పట్టాలమధ్య కాలు చిక్కుపడింది పనిలోంచి తప్పించేశారతన్ని: అయిదేళ్ళుగా ఆ దిబ్బని ఆశ్రయించి బ్రతుకుతున్నాడు. పెళ్ళికెదిగిన ఇద్దరు కూతుర్లు గుండెలమీద కుంపట్లయితే-నెత్తిమీద కుంపటెత్తాల్సినవాడు గుడిసెలో అగ్గెటి, పెళ్ళాంతో వేరెళ్ళి తన గంజి తాను కాచుకుంటున్నాడు. చెట్లులా ఎదిగిన ఆడపిల్లలు, చేతికందిరాని చిన్నకు రాడు. చేతి క్రిందో కర్ర మిగిలేయతనికి.

ఒంటి కాలిమీద నిలబడిన కొండయ్య మీద అధర్మయుద్ధం చేయలేదు ధనపతి గారు. ఆయనా ఒంటి కాలిమీదే లేచారు.


"అదేంటి సార్!"

"అవునయ్యా! అదంతే! నీ దొడ్లో కాలవ నీరు, నా బంగ్లా కేసి రాకూడదు. మరెక్కువ మాట్లాడితే పోరంబోకు స్థలానికి ప్రభుత్వం వాళ్ళిచ్చిన పట్టా క్షణంలో పీకేయించగలను."

"అదికాదు సార్! అదేం తుక్కు గట్రా పారే కాలవ నీరు కాదు, వర్షంనీరు. అంతే కదండి".

"అదేం నాకు తెలియదు. అర్జంటుగా ఆపేయాలి. రాత్రికిక్కడ పెదపెద్దోళ్ళు కారుల్లో వస్తారు. ఆ నీరు ఇటు రాకూడదు. అడ్డుకట్ట వేయించు".

"సార్! గట్టువేయిస్తే నీరు నిలవుండి—నా దిబ్బ కరిగిపోతుంది. బయటకు వెళ్దామంటే అవిటివాణ్ణి నావల్ల కాదు. కూలీకైనా ఈ వర్షంలో మనిషి దొరకడు".




అతి మెత్తటి సోఫా ముళ్ళ కంపలా అనిపించింది ధనపతి గారికి. చిరాకుగా లేచి "అవన్నీ నాకు తెలియవు. కూలోళ్ళ చేత చేయిస్తావో, నువ్వు-నీ కుటుంబమే కష్టపడతారో మరో గంటలో చూస్తాను. నీ దిబ్బమీద నీరు-న ఇంటికేసిరాకూడదు. అదంతే" అనేసి లోపలకు వెళ్ళిపోయేరు.

మరో గంటకు మటన్ ఫ్రైతో మస్తుగా భోంచేసి, కళ్ళకు మత్తుగా నిద్రముంచుకొస్తుంటే మేడెక్కారు ధనపతిగారు. మంచం మీద ఒరుగుతూ గ్లాస్ విండోలోంచి చూశారు.

కొండయ్య కుటుంబం వర్షంలో పడుతు లేస్తూ అడ్డుకట్టలేస్తున్నారు. కొండయ్య పెళ్ళాం తట్టతో మట్టి తెస్తోంది. తట్టలో సగం మట్టి వర్షానికి కొట్టుకునిపోతోంది.

యవ్వనం వాగులాపొంగుతున్న కొండయ్య కూతుర్లు అడ్డుకట్ట వేస్తున్నారు. మోకాళ్ళవరకు పరికిణీలు ఎగగట్టి మట్టిలో కూరుకునిపోతు వానలో పనేస్తున్నారు. జాకెట్లు వంటికి అతుక్కుపోయేయి. వయసులోఉన్న ఆపిల్లల ఒంపుల్ని కయ్యాగాల్ని వర్షం బయటకు వంచేస్తోంది.

అదే దీక్షగా చూస్తున్న ధనపతిగారు భార్య లోపలకు రావటంతో మర్యాద కాదన్నట్టు (దక్కదన్నట్టు) చూపుమార్చి భాగ్యను దగ్గరకు తీసుకున్నారు.

ధనపతిగారు చూపుల్ని మరల్చినా, క్రింద గది కిటికీలోంచి ఊచల్ని పట్టుకుని చూస్తూన్న రాజ్‌బాబు మాత్రం చూపు మార్చలేదు. అదే చూస్తున్నాడు.

* * *

కొండయ్య కొయ్యబారిపోయేడు. భార్య తెచ్చిచ్చిన పుస్తకాలు తలొంచుకున్న కూతుర్ని చూడగానే కంగారుపడ్డాడు. కోపం, ఉద్రేకం, పౌరుషణం ముఖంమీద కలియ తిరిగేయి.

"పాపిష్టి దానా! తింటానికితిండి లేకున్నా వంశానికి మచ్చలేదే! గుడిసె చిన్నదైనా గుణానికి చిన్నవాళ్ళం కాదని గర్వ పడ్డానే. అలాంటిది ముదనష్టపుదానా ఈ కొంపకి నిప్పెడతావా?" కూతురిమీద విరుచుకు పడ్డాడు.

ఆమె వెక్కి వెక్కి ఏడుస్తూ, ఏడుపు, వెక్కిళ్ళు కలగలిపి చెప్పింది "నాకేం తెలియదు. రాజ్‌బాబే ఆ పుస్తకాలు—బొమ్మలు ఇస్తున్నాడు. ఆ కథలు చదివి ఆ కథల మీద నా అభిప్రాయం రాయమని ఉత్తరాలమీద ఉత్తరాలు విసురుతున్నాడు"

కొండయ్యకా పుస్తకాలు చూడటానికి, ఉత్తరాలు చదవటానికి అసహ్యం కలించేయి. ఆవేశం, కోపం, అసహాయత ఆక్రందన రూపంలో ధనపతిగారి ముందు బయటపెట్టేడు. నిలదీశాడు.

"కూటికి మేం లొంగి పోతాం సార్! మీ మాటకి లొంగిపోతాం. మీ పలుకుబడికి లొంగిపోతాం. మా కడుపు కక్కుర్తికి లొంగి పోతాంసార్ అవసరం ఉందని. అవకాశం వేసుకోవటం పెద్దదనం కాదుసార్."

ధనపతిగారు తొందర పడలేదు నిదానంగా అన్నారు.

"పాడిఆవుని, పడుచుపిల్లని పదిమంది కంట పడేట్టు వుంచకూడదయ్యా జాగ్రత్తచేసుకోవాలి. నీపిల్ల కట్టుబాటులోవుంటే కథ ఇంత

# ఆంధ్రభూమి
సచిత్ర వారపత్రిక

## జన్మదిన ప్రత్యేక సంచిక

## రు. 5000 కథల పోటీ

ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక మరో కొద్ది నెలల్లో అయిదో పుటినరోజు జరుపుకోబోతున్నది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రచయిత(త్రు)లకు ఆకర్షణీయమైన బహుమతులను ఇవ్వదలిచాము.

కథలపోటీ జన్మదిన సంచికకు ప్రత్యేక ఆకర్షణ

మొదటి బహుమతి రు. 1500

రెండవ బహుమతి రు 1000

మూడవ బహుమతి రు 750

5 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొక్కటి

రు. 350

### పోటీ నియమ నిబంధనలు

1. కథ పన్నెండు అరఠావులకు మించరాదు. (అరఠావు అంటే ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్ సైజుకి రెట్టింపు)
2. కాగితానికి ఒకవైపునే సిరాతో రాయాలి.
3. ఇతివృత్తం తెలుగువారి జీవితానికి సంబంధించినదై వుండాలి.
4. సొంత రచనలేగాని అనువాదాలు, అనుసరణలు పనికిరావు.
5. బహుమతి పొందని కథల్లో నచ్చినవాటిని ఆంధ్రభూమి సచిత్ర వార (మాస) పత్రికలో ప్రచురించే హక్కు మాకు వుంటుంది.
6. ప్రచురణకు స్వీకరించని కథలను త్రిప్పిపంపాలంటే స్టాంపులు అంటించిన చిరునామాగల కవరు తప్పనిసరిగా జత చేయాలి.
7. పోటీకి పంపించే రచనమీద కవరుమీద 'కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి.
8. కథల ఎన్నిక విషయంలో తుది నిర్ణయం ఎడిటర్‌దే. దీనిపై ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.
9. ప్రతి కథ చివరా రచన తమ సొంతమేననీ, ప్రసారంగాని, ప్రచురణగాని కాలేదని హామీ వుండాలి.
10. కథ బాగున్నా పై నిబంధనలు పాటించకపోతే రచనలు పోటీకి పరిశీలించడం కుదరదు.
11. రచనలు—ఎడిటర్: ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36 సరోజినిదేవిరోడ్, సికింద్రాబాద్—500003 అనే చిరునామాకు పంపించాలి.

## పోటీ కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ
## 1982 మే 31



### పాపా !

"నీ పేరేమిటి పాపా!" అడిగాడు నాథ్ రోడ్డుమీద ఆడుకుంటున్న పాపాయిని

పాప మాటాడలేదు. చూస్తుండి పోయింది.

"చాక్లెట్ ఇస్తాను...రా...." అన్నాడు నాథ్ ముద్దుగా.

"వుండు, మా అమ్మకు ఈ గోలు సిచ్చి వస్తా...." అంటూ తుర్రుమంది పాప.

- బి. వేణు (గుత్తి)

దూరం నడిచేదికాదుగా. చెరువుకుండే అడ్డుకట్టకి చిన్న చిల్లుపడితేచాలు దొర్లుకొచ్చేస్తుంది. ఏపాటో అవకాశంఇవ్వండి మావాడు ఉత్తరాలు రాయడుగా...కట్టడి చేసుకోవాల్సింది నీ కూతుర్ని ఎరా"

కొడుకు తాలూకు రసికత్వానికి ఆయన పొంగిపోయారో ఆయన ముఖంమీద కనపడలేదు

ధనపతిగారి మాటలు కొండయ్యలో కోపాగ్నిని పెంచేయి.

"చూడండి సార్! నా దొడ్లో కాలవ-మీ బంగ్లాకేసి పారిందనీ, అడ్డు వేయకపోతే నా గుడిసెనే అయిపు జాడా లేకుండా చేయిస్తానన్నారు గుర్తుందా?

అది ఒట్టి పేదోళ్ళ కన్నీటి నీరే సార్! కాని ఇప్పుడు మీ బంగ్లానించి నా గుడిసెకేసి పారుతున్నది అహంకారం, అరాచకం, అవినీతి అన్నీ పారుతున్నాయి. అవి మొన్నా-నిన్నా ఈవాళా ఇంకా పారుతూనే వుంది.

ఆ మురికి కాలువకు మీరు అడ్డుకట్ట వేసుకున్నారా సరే లేకుంటే మా పోటి కడుపు మండినోళ్ళు వేయాల్సి వచ్చినపుడు అడ్డుకట్టతో ఆగిపోం సార్! అవంలవతల పక్కా ఏదీ మిగలదు. అది మర్చిపోకండి" అంటూ గర్జించేడు.

ధనపతిగారి నోటమాట రాలేదు. కొండయ్య ముందుకు కదిలేడు. ❋